క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు రూరల్: సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విఠా సుబ్బరత్నం కల్యాణ మండపంలో రాచర్ల మండలం, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 కుటుంబాలకు ఒక వలంటీర్, సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, ఒక వలంటీర్‌కు ఇద్దరు గృహసారథులు ఉంటారని చెప్పారు. చంద్రబాబు హయాంలో రైతులు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామంటూ మాట తప్పారని పేర్కొన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య, రాచర్ల ఎంపీపీ ఖాశింబీ, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటా నరసింహులు, నగర పంచాయతీ కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు గోన రంజిత్‌కుమార్, డాక్టర్ జేవీ నారాయణ, ముద్దర్ల శ్రీను, సీఆర్ఐ మురళి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జంతు శాస్త్రంలో విజయరాణికి డాక్టరేట్



డాక్టరేట్ పొందిన సిస్టర్ విజయరాణి

దొనకొండ: స్థానిక ఆర్‌సీఎం ఎయిడెడ్ పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ ఏరువ విజయరాణి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఫీడ్ వినియోగం సామార్థ్యాలతో మొక్క, జంతు, ప్రొటీన్ ఆహారాలు, మూల్యాంకన, చిన్నస్థియ వృద్ధి పని తీరు అనే అంశంపై ప్రొఫెసర్ జగదీశ్ నాయక్ సహకారంతో చేసిన పరిశోధనకు జంతు శాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన సిస్టర్ విజయరాణిని సిస్టర్ సంతోషమ్మ, సిస్టర్ మేరీ, సిస్టర్ పాల్ ట్రీజా, ఆర్‌సీఎం చర్చిల గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిన భాగ్యయ్య, ఆర్‌సీఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ స్టనిస్లాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

127 మందికి కంటి పరీక్షలు

కురిచేడు: స్థానిక దర్గా సెంటర్లో ఒగ్గు ఆదిలక్షుమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరంలో 127 మందికి కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో నంద్యాలకు చెందిన శాంతి రామ్ మెడికల్ కాలేజీ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఆది కంటి పరీక్షలు చేశారు. వారిలో 60 మందికి నేత్ర శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరంతతా నంద్యాల రావాలని సూచించారు. ఆర్గనైజర్ రామ్మూర్తి, కో ఆర్డినేటర్ ప్రకాష్ పాల్గొన్నారు.

వాడవాడలా మహిళా దినోత్సవం



మార్కాపురంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా ప్రజాప్రతినిధులు



దర్శిలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్



గిద్దలూరు: విశ్వభారతి స్కూల్లో..



దొనకొండ: ఎంపీపీ ఉషాను సన్మానిస్తున్న డ్వాక్రా మహిళలు



ముండ్లమూరు: ఎంపీపీ సునీతను సన్మానిస్తున్న మహిళలు

మార్కాపురం టౌన్: మహిళా దినోత్సవం బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో, కళాశాలల్లో ఘనంగా జరిగాయి. స్థానిక డాక్టర్ సామ్యూల్ జార్జి ఫార్మసి కళాశాల, జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా ముఖ్య అతిథిగా హాజరై మహిళల ప్రాధాన్యం వివరించారు. ఇంజినీరింగ్ కళాశాలలో రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.ప్రసన్న రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్లు రమాదేవి, రత్నకుమారి, దినా, భూలక్ష్మి, రాణి, శిరీషా పాల్గొన్నారు. ఓం సాయి వికాస్ విద్యానికేతన్‌లో కార్యక్రమానికి దోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మిని కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చలయ్యలు సన్మానించారు. ఏ–1 గ్లోబల్ కళాశాల చైర్మన్ షంషేర్ అలీబేగ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. వాసవీ విద్యానికేతన్‌లో డైరెక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. డ్వాక్రా బజార్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏపీఎం రమేష్‌బాబు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. మెప్మా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ సతిమణి మాజీ కౌన్సిలర్ లీలావతి, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, హర్షిత బాబీ, రంగలక్ష్మమ్మ, మెప్మా పట్టణ కార్యదర్శి, వైఎస్సార్ సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు దుర్గాసాగర్, కో ఆప్షన్ సభ్యురాలు వనజాక్షి, వార్డు ఇన్చార్జిలు రోజ్ లిడియా, సుస్మిత భూషణ కుమారి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక టీచర్స్ కాలనీలోని బిలీవర్స్ ఈస్టన్ చర్చి ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. మహిళలను సత్కరించారు. 40 మంది పేదలకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. డాక్టర్ జోబ్‌పాల్, ప్రశాంతి ఆగస్టీన్, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

కొమరోలు: సృష్టికి మూలం మహిళని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ మహిళామణులు లేనిదే ప్రపంచం లేదన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, మండల మహిళ సభ్యులు వెంకట సుబ్బమ్మ, బాలసిద్ధమ్మ పాల్గొన్నారు.

దొనకొండ: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏపీఎం జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ ఉషా మురళి హాజరయ్యారు. తొలుత కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ ఉషామురళిని డ్వాక్రా మహిళలు ఘనంగా సన్మానించారు. వెలుగు సీసీలు, వీఓఏలు, నోడల్ స్టోర్ మేనేజర్ పి.ఎ ప్రాయిమ్ పాల్గొన్నారు.

తాళ్లూరు: మహిళలే సమాజ ప్రగతికి వెలుగులని వక్తలు అన్నారు. తాళ్లూరు, తూర్పుగంగవరం గ్రామాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ బి.రత్నం ఆధ్వర్యంలో వైద్యురాలు మౌనిక, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. తాళ్లూరు కస్తూరిబా పాఠశాలలో వ్యవసాయాధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఓ సుజిత పాల్గొన్నారు.

దర్శి: మహిళలకు పురుషులతో సమాన హక్కులు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్ అన్నారు. దర్శిలో మహిళా దినోత్సవం ఎస్సీ కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలను ఘనంగా సన్మానించారు. సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ రామకృష్ణ, న్యాయవాదులు సురేష్, మనోహరమ్మ, సంఘ సేవకులు జీవీ రత్నం పాల్గొన్నారు.

ముండ్లమూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఎంపీపీ సుంకర సునీతను మండల సమాఖ్య ప్రతినిధులు సన్మానించారు. పోలవరం వేదా ఫార్మసీ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రిన్సిపాల్ సుధాకర్ అందజేశారు. పలువురు లెక్చరర్స్‌ను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం హనుమంతరావు, సీసీలు మోహనరావు, డేవిడ్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని గిద్దలూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారాదానమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. సూపర్‌వైజర్లు జ్యోతి, సుబ్బలక్ష్మి, వసంతకుమారి, న్యాయవాదులు అంజనికుమార్, నాగేంద్రబాబు పాల్గొన్నారు. విశ్వభారతి స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరస్పాండెంట్ బండారు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడులో మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వెలుగు కార్యాలయంలో ఏపీఎం పిచ్చయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.కృష్ణవేణి, ఎస్‌బీఐ మేనేజర్ చెన్నా మణికంఠేశ్వర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్బీఐ ద్వారా 8 గ్రూపులకు రూ.60 లక్షల చెక్‌లు అందించారు. వెలుగు సీసీలు సాయిలు, శ్రీనివాసులు, సిబ్బంది వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీదేవి, మండల సమైఖ్య కార్యదర్శి రంగరత్నమ్మ, దిబ్బమ్మ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: రాష్ట్ర ప్రభుత్వం సమాజంలో మహిళలకు ఉన్నత స్థానం కలిపిస్తోందని, మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని ఎస్ఐ కడలి దీపిక, కేజీబీవీ ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం కర్నాటి గోపాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం, గొట్లగట్టు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం మండల మహిళా సమాఖ్య సభ్యులు, మహిళా ఉద్యోగినులను ఘనంగా సన్మానించారు.

పొదిలి: జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యాలయాల్లో బుధవారం వేడుకలు జరిగాయి. సీడీపీఓ కార్యాలయం, వెలుగు కార్యాలయం, బిట్స్ విద్యా సంస్థలు, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గునుపూడి భాస్కర్ గృహంలో, పలు విద్యా సంస్థల్లో, యూటీఎఫ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మహిళలకు సన్మానాలు చేశారు. సీడీపీఓ సుధామారుతి, ఏపీఓ మాణిక్యం, బిట్స్ విద్యా సంస్థల అధినేతలు బెల్లం కొండ విజయలక్ష్మి శ్రీనివాస్, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



తాళ్లూరు: సిబ్బందిని సన్మానిస్తున్న వైద్యాధికారి



తర్లుపాడులో గ్రూప్ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్



పొదిలి: వెలుగు కార్యాలయంలో మహిళలకు సన్మానాలు



కొనకనమిట్లలో..



బేస్తవారిపేట: మహిళలను సత్కరిస్తున్న చర్చి ఫాదర్ జాన్ రంగయ్య

దేశాభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషించాలి



వైపాలెంలో గిరిజనులకు బహుమతులిస్తున్న సెబ్ సీఐ రాగమయి



వైపాలెంలో కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులను సన్మానిస్తున్న అధికారులు

పెద్దదోర్నాల: మహిళలు విద్యావంతులై దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సెబ్ సీఐ రాగమయి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సెబ్ సీఐ మాట్లాడుతూ.. మహిళా వివక్షను అధిగమించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. ఈ సందర్భంగా గిరిజన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు సందేశాత్మకంగా ఉన్నాయి. ముందుగా గిరిజన మహిళలలతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్టుమెంట్ అధికారి అన్నపూర్ణ, ఏరియా కోఆర్డినేటర్ వేమయ్య, పెద్దమంతనాల ఉపాధ్యాయుడు మంతన్న తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: స్థానిక కేజీబీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటరీ వర్కర్లు, కుకింగ్ ఏజెన్సీల నిర్వాహకులను సన్మానించారు. స్థానిక అంగన్‌వాడీ బీసీ కేంద్రానికి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుళ్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ పి.ఆంజనేయులు, ఎస్సై జి.కోటయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తిరుమలదేవి, సీడీపీఓ పద్మావతి, చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ విట్టా కోటేశ్వర్లు, టి.వీరాచారి, జ్యోతి ప్రసాద్, సయ్యద్ నూర్‌బాష, పబ్బిశెట్టి రవికుమార్, నాగయ్య, షేక్.మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన, పారిశ్రామిక అభివృద్ధి, ఉద్యోగాల కల్పన తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తూర్పు రాయలసీమ నుంచి పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డిలను ఈ నెల 13న జరుగుతున్న ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి ఆయన పార్టీ నాయకులతో కలిసి ఎస్వీకేపీ కళాశాల రోడ్డు, జవహర్‌నగర్ కాలనీలో ప్రచారం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంక్షేమానికి, విద్యారంగ అభివృద్ధికి, పండింట్ టీచర్ల ప్రమోషన్లకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి షంషేర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు హర్షితబాబీ, వార్డు ఇన్చార్జిలు ముత్తారెడ్డి వెంకటరెడ్డి, రోజ్ లిడియా, ఉత్తమ్‌కుమార్, గురవయ్య, పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు కాలువ దుర్గ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు టి.బాలసుబ్బారావు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కురిచేడు: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు పట్టం కట్టాలని జడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి కోరారు. గొల్లపాలెం, కాటంవారిపల్లె, పేరుంబొట్లపాలెం, అలవలపాడు, బోధనంపాడు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇతర జిల్లాల్లో ఉన్న ఓటర్లను ఫోన్‌లో ఓట్లు అభ్యర్థించారు. మండల సచివాలయం కన్వీనర్లు ముప్వా శ్రీనివాసులు, దాసరి రమేష్, ఎన్వీ నాగిరెడ్డి, షేక్ మౌలాలీ, వెలుతుర్ల ఏడుకొండలు రెడ్డి, సారెడ్డి నాగిరెడ్డి, నుసుం సుబ్బారెడ్డి, కానాల వెంకటరెడ్డి, బోధనంపాడు మాజీ సర్పంచ్ బత్తుల చిన సుబ్బయ్య, వేమా చిన్న ఆంజనేయులు, అంకె కృష్ణ, మండల సోషల్‌మీడియా కన్వీనర్ కోలా సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

కొమరోలు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీపీ కామూరి అమూల్య కోరారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె బ్రాహ్మణపల్లె, యర్రపల్లె, మిట్టమీదిపల్లె, పామూరుపల్లి, మదవపల్లి, గోనపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, నిర్మలాదేవి, సర్పంచ్ రామసుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు రామనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పొదిలి: తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి శ్యామ్ ప్రసాదరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రచారం ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పట్టణ, రూరల్ ప్రాంతంలో గ్రాడ్యుయేట్లను కలిసి మద్దతు అభ్యర్థిస్తున్నారు. బుధవారం 10వ వార్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో తొలి ప్రాదాన్యం ఓటును శ్యాంప్రసాద్‌రెడ్డికి వేయాలని కోరారు. నమూనా బాలెట్‌లు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్, సచివాలయాల కన్వీనర్ ఇన్‌చార్జ్‌లు జి.చెన్నారెడ్డి, పేరం సుభాష్‌రెడ్డి, గూడూరి వినోద్, మందలపు శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈశ్వరరెడ్డి, ఖాశీం, ప్రేమ్, శింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కంభం: వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో కంభంలో, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి ఆధ్వర్యంలో కందులాపురంలో, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా ఆధ్వర్యంలో గూడెంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న రామసుబ్బారెడ్డి

తర్లుపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రం తర్లుపాడులో వైఎస్సార్ సీపీ నాయకుడు రామసుబ్బారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ ప్రచారం చేశారు. గ్రాడ్యుయేట్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ బాలమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, నాయకులు ఏబినేజర్, బ్రహ్మయ్య, వి.శ్రీనివాసులు, కరీముల్లా, కాశీంరావ్, పి.కృష్ణారావు పాల్గొన్నారు.

'ఏకలవ్య'లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ శామ్యూల్‌జోబ్ తెలిపారు. 5వ తరగతిలో ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికలు ఏప్రిల్ 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి రాత పరీక్ష ఏప్రిల్ 30వ తేదీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 8వ తరగతిలో మిగిలి ఉన్న 12 బాలుర సీట్లకు సైతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. www.aptwfurukuam.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 73307 69942, 94416 22761 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నిరుపేద విద్యార్థులకు అండగా రజక సంఘం



డైరీని ఆవిష్కరిస్తున్న రజక సంఘ నాయకులు

పెద్దదోర్నాల: జిల్లాలోని నిరుపేద రజక విద్యార్థుల చదువు ఆగకుండా ఉండేందుకు రజక విద్యా సేవా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘ అడ్మిన్ అమర్తలూరి సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివ సదనంలో కోటపాటి శ్రీనివాసులు అధ్యక్షతన ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం 2023 డైరీ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొన్నె ప్రసాదరావు, కళ్లగుంట వెంకట్రావ్ పాల్గొన్నారు. దేవలూటి శంకర్, మిరియాల రమణల అధ్యర్యంలో నిర్వహించిన సమావేశంలో పానుగంటి నాసరయ్య, పిచ్చయ్య, వంగపాటి వెంకటేశ్వర్లు, కోటపాటి శ్రీను తదితరులు పాల్గొని డైరీని ఆవిష్కరించారు.

మాజీ ఎమ్మెల్యే కందుల వర్ధంతికి తరలిరావాలి

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో గురువారం మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జునరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు. భారీ స్థాయిలో జాతీయ స్థాయి బండ పందెం, భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కందుల నాగార్జునరెడ్డి అభిమానులు, నాయకులు తరలి రావాలని ఆయన కోరారు.

ఇసుక లారీ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

తాళ్లూరు: ఇసుక లారీ బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. బుధవారం విఠలాపురం వద్ద బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకులను ప్రమాదవశాత్తు ఇసుక లారీ ఢీకొట్టింది. బీహార్‌కు చెందిన విశాల్, దీపక్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఒంగోలు తరలించారు.



